క్లుప్తంగా

గోవా మద్యం స్వాధీనం



మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న సెబ్ అధికారులు

మార్టూరు: గోవా రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం బాటిళ్లు తీసుకువచ్చి స్థానికంగా విక్రయిస్తున్న ఇద్దరిని పర్చూరుఎస్‌ఈబీ అధికారులు అరెస్టు చేశారు. ఎస్‌ఈబీ ఎస్సై శివరామ్ ప్రసాద్ వివరాల మేరకు.. జొన్నతాళి గ్రామానికి చెందిన ఇండోలా నాగార్జునరెడ్డి ట్రావెల్స్ బస్సులకు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనేపథ్యంలో గోవా నుంచి మద్యం బాటిళ్లను మార్టూరు తీసుకువచ్చి తమ గ్రామానికి చెందిన మురుకొండ వేణుబాబు, నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెం గ్రామానికి చెందిన నడిపినేని వెంకట సుధీర్‌కు మార్‌లకు సరఫరా చేస్తుంటాడు. ఈ క్రమంలో ముందస్తు సమాచారంతో ఎస్‌ఈబీ సీఐ యశోధరాదేవి శుక్రవారం అర్ధరాత్రి స్థానిక ఇండియన్ ఆయిల్ బంక్ సమీపంలో వేణుబాబు, నాగార్జునరెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 750 ఎంఎల్ మద్యం బాటిళ్లు 11, 2 లీటర్ల బాటిళ్లు ఒకటి మెత్తం 12 బాటిళ్లను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, పుష్యమి నక్షత్రం, దశమి తిథి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శనివారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. స్వామి ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఒంగోలు సెంట్రల్: జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్ వారు సంయుక్తంగా శనివారం ఉమ్మడి జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి ప్రారంభించారు. అద్దంకి కేఆర్‌కే కళాశాల ప్రథమ బహుమతి దక్కించుకోగా, ద్వితీయ, తృతీయ బహుమతులను డీఎస్ కళాశాల విద్యార్థులు గెలుచుకున్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. వీరందరికీ అభినందనలు తెలిపారు. జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ పీఓ రంగారావు, అహ్మద్, రెడ్ రిబ్బన్ కన్వీనర్ విద్యుల్లత, అధ్యాపకులు శ్రావణి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు ఓ వరం



చెన్నుపల్లిలో రోగులకు మెడికల్ కిట్ పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



వేటపాలెంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న వెంకటేష్

- వేడుకలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం
- ప్రజల నుంచి విశేష స్పందన
- మందులు పంపిణీ చేసిన కృష్ణచైతన్య, వెంకటేష్

అద్దంకి/అద్దంకి రూరల్/జే.పంగులూరు/బల్లికురవ/మేదరమెట్ల: జగనన్న సురక్ష పేదలకు ఒక వరమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం మండలంలోని కలవకూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచిత క్యాంప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణచైతన్య మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న సంకల్పంతో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రవేశ పెట్టారన్నారు. క్యాంపులో పాల్గొన్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. మందులు అవసరమైన వారికి కృష్ణచైతన్య మెడికల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనమంతరావు నాయకులు, వైద్యాధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

■ సంతమాగులూరు మండలంలోని మిన్నేకల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జేఏఎస్ కాంప్‌లో కృష్ణచైతన్య పాల్గొని మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా రామారావు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

■ బల్లికురవ మండలం చెన్నుపల్లి గ్రామంలో జరిగిన జేఏఎస్ క్యాంపులో 313 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, స్థానిక నేతలు దివ్వా రామాంజనేయులు, చింతల శ్రీనివాసరావు, వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్ భారతి, సౌజన్య పాల్గొన్నారు.

■ జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం అని జే.పంగులూరు ఎంపీడీఓ రామాంజినేయులు అన్నారు. అలవలపాడు గ్రామంలో జేఏఎస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్రీన్, ఎంపీటీసీ సభ్యురాలు నన్నేసా అధికారులు పాల్గొన్నారు.

■ మేదరమెట్ల మండలంలోని తమ్మవరం గ్రామ సచివాలయ పరిధిలోని మండల పరిషత్ పాఠశాలలో జేఏఎస్ కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట..

వేటపాలెం: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం వేటపాలెం సచివాలయం–3 పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరంలో రోగులకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, తహశీల్దార్ అశోక్‌వర్ధన్, ఈఓఆర్‌డీ రాజ్యలక్ష్మి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, అందే కృష్ణ, జిడుగు మస్తాన్, కర్ల ప్రసాద్, షేక్ కజ్జీ, ఆవుల అశోక్, సాదు రాఘవ, పిట్టు హనుమందరావు, సజ్జా పవన్, ఏపీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట..

యద్దనపూడి/కారంచేడు/మార్టూరు/చినగంజాం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని, వందలాది మంది వైద్య శిబిరాలకు హాజరవుతున్నారని ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. శనివారం మండలంలోని పూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 742 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మోహన్‌రావు, వైద్యాధికారులు సుభాషిణి, వినీతా, నిహారిక, హరికృష్ణ, వీరబాబు, లక్ష్మిగౌరి, వీరేంద్ర, సర్పంచ్ మేకా సుధాకర్, పాల్గొన్నారు.

■ పర్చూరు మండలంలోని అడుసుమల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాంపును ఎంపీపీ మేకా ఆనందకుమారి ప్రారంభించి మాట్లాడారు. 380 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. క్యాంపులో డాక్టర్ గౌతమ్, డాక్టర్ మైత్రేయి, డాక్టర్ జీ అనీల్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నాగరాజులు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వెంకట్రామయ్య, లక్ష్మీనర్సయ్య, గ్రామ సర్పంచ్ చెన్నుపల్లి లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

■ మార్టూరు మండలం కోలలపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా 600 మందికి వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం సతీష్‌కుమార్, ఎంపీడీఓ జీ నితిన్, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, వైద్యులు దివ్య లహరి, రేష్మా సుల్తానా, అశోక్‌రెడ్డి, నిహారిక, అభిజ్ఞ, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

■ చినగంజాం మండలంలోని కొత్తపాలెం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 444 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసినట్లు ఎంపీడీఓ కే స్వరూపరాణి తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఆసోది భాగ్యలక్ష్మి, సర్పంచ్ ఆసోది బ్రహ్మారెడ్డిలు క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ అడిషనల్ సీఈవో ఎస్ హనుమంతరావు క్యాంపును పర్యవేక్షించారు. డాక్టర్ ఎస్ విజయభాస్కరరావు, పీ సాయిశ్రీచరణ, రవిప్రకాష్, షణ్ముఖశ్రీ, వైద్య సిబ్బంది పాదిలి రాఘవ, మహేష్, వాణిశ్రీ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

చీరాల: చీరాల రూరల్ మండలం తోటవారిపాలెం –2 సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వెంకటేష్ ఆయన పాల్గొని మందులు పంపిణీ చేశారు. ప్రజలను పలకరించి వారితో మాట్లాడారు. కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఎంపీడీవో నేతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు పార్వతి, బిట్రా శ్రీనివాసరావు, పి.శ్రీను, అందె సాంబశివరావు, గుమ్మడి చిన్నబాబు, బుర్ల మురళి, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, డేగల వెంకటేశ్వర్లు, పిట్టు పోలయ్య, శీలం వెంకటేశ్వరమ్మ, జి.శ్రీనివాసరావు, ఎం.బాబూరావు, ఎం.శంకర్, చెన్నంశెట్టి హరి, దామర్ల నరసింహారావు, బి.నాగరాజురెడ్డి, ఏపీఎం సుబ్బారావు,చీరాల మండల జెసిఎస్ ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తమ్మవరంలో మెడికల్ కిట్లు అందజేస్తున్న కృష్ణచైతన్య



తోటవారిపాలెంలో సిబ్బందితో మాట్లాడుతున్న వెంకటేష్



అడుసుమల్లిలో మందులు అందిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో



కొత్తపాలెంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న అధికారులు



అలవలపాడులో జేఏఎస్‌లో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది



కొలలపూడిలో మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది



పూనూరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చీరాలలో ఆహా క్యాంటీన్ ప్రారంభం



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: మెప్మా ఆధ్వర్యంలో చీరాల ఏరియా వైద్యశాలలో శనివారం ఆహా క్యాంటీన్‌ను చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆహా క్యాంటీన్ రోగులకు మంచి సేవలు అందిస్తుందన్నారు. క్యాంటీన్‌లో తక్కువ ధరలకు విలువైన పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు అందుతాయన్నారు. అలానే రోగులకు సహాయకులుగా వైద్యశాలకు వచ్చేవారు ఈ క్యాంటీన్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. వైద్యశాలలో ఇచ్చే ఉచిత భోజనంతో ఆహా క్యాంటిన్ అందించే ఆహార పదార్థాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మెప్మా సీఎంఎం సుబ్రమణ్యం, సీవోలు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

ప్రజల గడప వద్దకే ప్రభుత్వ పాలన



పథకాల బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

- నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: ప్రజలందరి సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. శనివారం చీరాల రూరల్ మండలం సాల్మన్ సెంటర్ పంచాయతీలో సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సమావేశం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ప్రభుత్వం అన్నివర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయాని అని అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీకి అండగా నిలిచి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చేసేందుకు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఎంపీటీసీ గోలి నాగరాజు, మాజీ సర్పంచ్ అడపా ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ ఎం.పద్మ, గుంటూరు వెంకటసుబ్బారావు, గుర్రం బుజ్జి, చిన్ని లీలాధర్, గాంధి, పేర్లి మనోహర్, జి.సుబ్రహ్మణ్యం, షేక్ అబ్దుల్ కలాం, బాజి, కౌన్సిలర్లు చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలిత, మించాల సాంబశివరావు, పి.సుబ్బయ్య, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, శిఖా సురేష్, కె.విజయప్రకాష్, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు షేక్ సుభాని, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణం ప్రాణాల మీదకు రాకూడదు



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ చెంచుప్రసాద్

పర్చూరు (కారంచేడు): మీరు చేసే అజాగ్రత్త ప్రయాణాల ద్వారా మీ ప్రాణాలకు ముప్పురాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌ఐ చెంచుప్రసాద్ హెచ్చరించారు. శనివారం ఆయన నో యాక్సిడెంట్ డేను పురస్కరించుకొని పర్చూరులో ఆటో డ్రైవర్లు, ద్విచక్రవాహనదారులకు ప్రయాణాలపై అవగాహనలు కల్పించారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ఇక మీదట మీ ప్రయాణాలు జాగ్రత్తగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నోబ్యాగ్‌తో మానసిక ఉల్లాసం



స్వర్ణపాలెంలో పూలతో పాఠశాల పేరు రాసిన విద్యార్థులు

కారంచేడు: విద్యార్థులు తమ తరగతి గదుల్లోని చదువులతో పాటు మానసిక ఉల్లాసంతో ఉండాలని ప్రభుత్వం నో బ్యాగ్ డేను తీసుకొచ్చిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని స్వర్ణపాలెం, కారంచేడు, కుంకలమర్రు మొయిన్, ఆదిపూడి గ్రామాల్లో నో బ్యాగ్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెడుతూ యోగాలు, పాఠశాల ఆవరణల్లోని పూలతో అందంగా బొకేలు తయారు చేయడం, అట్ట ముక్కలు పేపర్లతో వివిధ రకాల ఆకృతులు తయారు చేయడం, బొమ్మలు గీయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో స్వర్ణపాలెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల యోగా విన్యాసాలు, పూలతో తమ స్కూల్ పేరు రాయడం వంటికి విశేషంగా ఆకర్షించాయి.

ప్రకృతికి పట్టుగొమ్మ జీవామృతం



పూనూరులో జీవామృతం విధానాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ మోహన్‌రావు



నక్కబొక్కలపాడులో బీజామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

యద్దనపూడి: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలను రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా సాగుచేయటం ద్వారా మనుషులు ఆరోగ్యంతో పాటు పర్యావరణం బాగుంటుందని పర్చూరు ఏడీఏ మోహన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పూనూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రకృతిలో దొరికే ఆకుల ద్వారా పురుగుల నివారణకు కషాయాలు తయారుచేసుకుంటూ పెట్టుబడులు తగ్గించుకొని వాతావరణ పరిస్థితులను తట్టుకొనే ప్రకృతి వ్యవసాయ విధానాన్ని పాటించాలని తెలియజేశారు. కార్యక్రమంలో వీఏఏ హరీష్, మోడల్ మేకర్ నాగరాజు, ఎల్‌టూలు వెంకటరత్నం, అనూష, ఐసీఆర్పీలు శ్రీలక్ష్మి, అశ్వని, సంధ్యారాణి, రాధ మెర్సెమ్మ, కోటేశ్వరావు, రైతులు పాల్గొన్నారు.

బీజామృతంతో చీడపీడలకు చెక్

బల్లికురవ: వరి నారుమళ్ల బొర్ల కింద వరిసాగుచేసే రైతులు బీజామృతం తయారీతో చీడపీడలను నివారించుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి సీహెచ్ కల్పన తెలిపారు. శనివారం నక్కబొక్కలపాడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద బీజీమృతం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు శ్రీదేవి రాంబాబు, ప్రతాప్, సోనియా, యమున, అనూష, నాగూర్‌వలి పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

చీరాల అర్బన్: పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా కళాశాలలో శనివారం సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీ కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సీనియర్ డైరెక్టర్ చింతా సుబ్రహ్మణ్యం, అవుట్ రీచ్ మేనేజర్ శివ, టీం లీడర్స్ శ్రీనివాసులు, కార్తిక్‌లు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీని అనుసరించి విద్యార్థినులు తమ నైపుణ్యతను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కాగ్నిజెంట్ సీనియర్ డైరెక్టర్ చింతా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠ్యాంశ సంబంధిత అంశాలే కాకుండా, వాటికి సంబంధించిన మూల విషయాలను కూడా సంగ్రహంగా తెలుసుకోవడం వలన ఉద్యోగవకాశాలను మరింతగా మెరుగవుతాయన్నారు. కార్యక్రమంలో జవహర్ విజ్ఞాన కేంద్ర మెంటార్ ఎస్వీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రాయితీపై మత్స్యకారులకు బోట్లు



మాట్లాడుతున్న ఫిషరీస్ అసిస్టెంట్ దామోదర్

వేటపాలెం: సముద్రంలో వేట సాగించే మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాయితీపై బోట్లు అందిస్తున్నట్లు ఫిషరీస్ అసిస్టెంట్ ఈ దామోదర్ తెలిపారు. మండల పరిధిలోని కఠారివారిపాలెం మత్స్యకార గ్రామంలో మత్స్యకార సాగుబడిపై మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పీఎంఎంఎస్‌వై, ఎఫ్‌డీఎస్ పథకాల్లో భాగంగా అమలవుతున్న రాయితీలు ప్రయోజనాలను వివరించారు. రెండు పథకాల్లో 75 శాతం రాయితీతో కూడిన బోటు, ఇంజిన్, వల ప్రయోజనాన్ని మత్స్యకారులు సద్వినియోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో సాగరమిత్ర పి అన్నపూర్ణ, బోటు యజమానులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కంభం: ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్న పోస్టల్ వారోత్సవాల సందర్భంగా తపాల శాఖ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం స్థానిక హెడ్ పోస్టాఫీసులో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జనంలోకి మనం అన్న నినాదంతో ప్రజల్లోకి వెళ్లి తపాలశాఖ లావాదేవీలు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. ఐపీఓ మహ్మద్ అలీ, ఐపీపీబీ మేనేజర్ సాయిరామ్, పీఎల్ఓ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రమణారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దసరా నవరాత్రోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వేటపాలెం: దసరా నవరాత్రోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వేంకటేశ్వరస్వామి దేశస్థానం కమిటీ అధ్యక్షుడు సాబినేని లలితబాబు, సెక్రటరీ పల్లక సత్యనారయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిటీ సభ్యులు శనివారం వివరాలు వెల్లడించారు. ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు ఆలయంలో దసరా నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాటు పూర్తి చేశామని తెలిపారు. ఆలయ ప్రాంగణంలోగల కళ్యాణ మండపాన్ని రూ. 50 లక్షలతో ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నవరాత్రోత్సవాల బ్రోచర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సాయని లక్ష్మీనారాయణ, పీ వెంకటసుబ్బారావు, అందే అంజయ్య, చుండూరి శివరామకృష్ణ, బాణాల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ రూమ్‌కు పరికరం అందజేత



పరికరాన్ని వైద్యాధికారికి అందిస్తున్న దాత

అద్దంకి: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఫిజియోథెరపీ కేంద్రానికి నాగులపాడు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దాత గార్లపాటి బాలశంకర్ టెన్స్ (ఎలక్ట్రిక్ పరికరం) పరికరాన్ని అందజేశారు. ఈ పరికరాన్ని ఆయన వైద్యాధికారి వాహిలా చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలోని ఫిజియోథెరపీ రూమ్‌లో చికిత్స చేయించుకునే వారిలో పక్షవాతం, వెన్నుపూస నొప్పులు, వంటి వారికి ఫిజియోథెరపీ చేయడంలో పనికివస్తుందన్నారు. తద్వారా రోగులకు సేవలు అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.